వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 305 గురువారం | 20 జూన్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



# నులి పురుగులను నివారిద్దాం

సంపూర్ణ ఆరోగ్యంగా జీవిద్దాం..

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

ఖిలా వరంగల్ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేసిన కలెక్టర్

8లో





# అడుగడుగునా.. నిరసనలు నిర్బంధాలు

## రణరంగంగా కౌన్సిల్ సమావేశం

బడ్జెట్ ప్రతుల చించివేత

భారీ సంఖ్యలో పోలీసుల మోహరింపు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, కౌన్సిలర్లకు అవమానం

గేటు బయటే వారి వాహనాల నిలిపివేత



వివరాలు 2లో..

వరంగల్ మహా నగర పాలక సంస్థ బడ్జెట్ సమావేశం రణరంగాన్ని తలపించింది. అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల నినాదాలతో కౌన్సిల్ హాల్ దద్దరిల్లింది. ఇరు వర్గాల మధ్య ఒక దశలో తోపులాట జరిగినంతపనైంది. మేయర్ గుండు సుధారాణి బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా బీఆర్ఎస్, బీజేపీ నేతలు పెద్ద ఎత్తున అడ్డుకున్నారు. బడ్జెట్ ప్రతులను చించి గాల్లోకి విసిరేశారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు. సిగ్గు, సిగ్గు అంటూ బల్లలు చరుస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధమే నడిచింది. ఎవరు ఏమి చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఒక దశలో కౌన్సిల్ హాల్ ను పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కౌన్సిల్ హాల్ పరిసరాల్లో పెద్ద మొత్తంలో మోహరించారు. ఇతరులెవరూ దరిదాపుల్లోకి రాకుండా అడ్డుకున్నారు. కార్పొరేటర్లు మినహా అందరినీ అక్కడి నుంచి పంపించివేశారు. అనంతరం సమావేశ మందిరానికి గడియ పెట్టి బయటి వారు లోనికి, లోపలివారు బయటికి రాకుండా కట్టడి చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్ల నిరసనలు, నినాదాల మధ్యనే రూ.650.12 కోట్ల అంచనాలతో బడ్జెట్ ఆమోదించినట్లు మేయర్ గుండు సుధారాణి ప్రకటించారు. దీనిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు కౌన్సిల్ హాల్ బయట గేటుకు అడ్డంగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

- వరంగల్ వాయిస్, వరంగల్





# వేడుకలకు వేదికేది.!

ఆరు సంవత్సరాలైన హాల్ పూర్తి కాలే

8లో..



# హ్యాట్సాఫ్ ఎమ్మెల్యే..

ఆటోలోనే అర్జీలపై సంతకం చేస్తున్న రామచంద్రనాయక్

రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రనాయక్ తన వర్క్ స్పీడ్ పెంచారు. ఇటీవలి కాలంలో నియోజవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న ఆయన ఓపికగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు వైద్య సేవ పొందిన రోగుల కుటుంబాలు, వివిధ సమస్యలతో వచ్చే వారి బాధలను ఆటోలోనే కూర్చుండి అక్కడికక్కడే సంతకాలు చేస్తూ పరిష్కరిస్తున్నారు. దీనిని చూసిన జనం మా ఎమ్మెల్యే ఎంతో సౌమ్యుడు.. అంటూ చర్చించుకుంటున్నారు. హ్యాట్ సాఫ్ ఎమ్మెల్యే ఆర్సీ నాయక్..

- వరంగల్ వాయిస్, డోర్నకల్

# అడుగడుగునా నిరసనలు.. నిర్బంధం



**రణరంగంగా కౌన్సిల్ సమావేశం**

**బడ్జెట్ ప్రతుల చించివేత**

**భారీ సంఖ్యలో పోలీసుల మోహరింపు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, కౌన్సిలర్లకు అవమానం**

**గేటు బయటే వారి వాహనాల నిలిపివేత**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో గురువారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన బల్దియా బడ్జెట్ సమావేశం రణరంగంగా మారింది. బీఆర్ ఎస్ పార్టీ నుంచి మేయర్ గా ఎన్నుకోబడిన గుండు సుధారాణి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినందున ఆమె తన కార్పొరేటర్ సభ్యత్వానికి అనర్హురాలైనందున మేయర్ స్థానాలో బడ్జెట్ సమావేశం నిర్వహించరాదంటూ గత రెండు రోజులుగా బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముందు ప్రకటించినట్లుగానే కౌన్సిల్ సమావేశాన్ని సైతం అడ్డుకున్నారు. బడ్జెట్ ప్రతులను చించి గాలిలోకి విసిరారు. గ్రేటర్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయకుండా మేయర్ అడ్డుపడుతున్నారని, గత ఆరు నెలలుగా జనరల్ బాడీ మీటింగ్ కూడా పెట్టకుండా తప్పించుకు తిరుగుతున్నారని పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు. డివిజన్లలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. లీకేజీలు అరికట్టడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నల్ల కండువాలతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు బడ్జెట్ సమాశానికి హాజరయ్యారు.

### పోలీసుల పహారాలో..

గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ పహారాలో గ్రేటర్ వరంగల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఉదయం నుంచే పోలీసులు బల్దియా కార్యాలయాన్ని పూర్తిగా తమ ఆధీనంలోని తీసుకున్నారు. కార్పొరేటర్ల మినహా ఇతరువెలరూ సమావేశ మందిరం వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. పెట్రోల్ పంప్ సమీపంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రైవేట్ వాహనాలను అటువైపు అనుమతించలేదు. కౌన్సిల్ హాల్ కు కొంత దూరంలో ఉన్న మరో గేటును సైతం పూర్తిగా మూసివేశారు. భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి వారి అనుమతి లేనిదే ఎవరినీ లోనికి అనుమతించలేదు. పాత్రికేయులను సైతం కౌన్సిల్ హాల్ దరిదాపుల్లోకి రాకుండా అడ్డుకున్నారు.

### ఎమ్మెల్సీలకు అవమానం..

అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మేయర్, కలెక్టర్, కమిషనర్ తోపాటు ఇతర ఉన్నతాధికారుల వాహనాలను కౌన్సిల్ సమీపంవరకు అనుమతించిన పోలీసులు బీఆర్ ఎస్ ఎమ్మెల్సీలపై వివక్ష చూపారు. వారి వాహనాలను గేటు బయటే నిలిపివేశారు. ఎట్టి పరిస్థితిలో లోనికి అనుమతించేది లేదంటూ ప్రకటించారు. దీంతో బీఆర్ ఎస్ ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తమ వాహనాలను గేటు బయటే పార్క్ చేసి కాలినడకన కౌన్సిల్ హాల్ కు చేరుకున్నారు. అయితే సమావేశ మందిరంలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లను పోలీసులు తనిఖీ చేసి పంపడంపై అసహనం వ్యక్తం చేశారు.

### కళాతోరణంపై రగడ..

కాంగ్రెస్ పార్టీలో చేరిన గుండు సుధారాణి సభ్యత్వం రద్దు చేయడంతోపాటు తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించవద్దంటూ, ఓరుగల్లు ఖ్యాతిని కాపాడాలని ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ కళాతోరణం తొలగించకుండా ఉండేలా తొలుత తీర్మాణం చేయాలని తర్వాత బడ్జెట్ పై చర్చ కొనసాగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పట్టుబట్టారు. కాకతీయుల ఖ్యాతిని, కీర్తిని గుర్తించుకునేలా బీఆర్ ఎస్ ప్రభుత్వం రాజముద్రపై ఆనాటి కళాతోరణం ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని తొలగించేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. దీంతో మొదలైన రగడ ఆద్యంతం రణరంగంగానే సాగింది.

## దొంగ చాటుగా పారిపోయారు

### -ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

ఓరుగల్లు ఖ్యాతిని ఇనుమడించేలా తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ కళాతోరణం తొలగించకుండా ఉండేలా తీర్మాణం చేయాలని పట్టుబడితే దానిని కనీసం పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్పొరేటర్లు వ్యవహరించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బడ్జెట్ ప్రతులను కూడా చదువకుండానే వారికి వారే ఆమోదించుకున్నట్లు ప్రకటించుకొని దొడ్డి దారిలో పారిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నేతల వ్యవహార శైలిని నిరసిస్తూ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గేటు ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడ కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఆయనను బలవంతంగా పక్కకు తప్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్యలు మాట్లాడుతూ ఎమ్మెల్సీలను అవమానించేలా వ్యవహరించిన వారిపై కోర్టుకు వెలుతామని హెచ్చరించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజా పక్షాన నిలిచి పోరాటం చేస్తామని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.





## రూ.650.12కోట్లతో..

### బల్దియా బడ్జెట్ ఆమోదం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2024-2025 సంవత్సరానికి గాను రూ.650.12 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ కు మెజారిటీ సభ్యులు చేతులెత్తి అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించింది. గ్రేటర్ కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి 1/3 కోరం హాజరైన తదుపరి బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను సభ్యుల ముందు ప్రవేశ పెటగా పాలక వర్గం ఆమోదం తెలిపింది. ఇందులో రూ.237.20 కోట్లు సాధారణ పన్నుల ద్వారా, రూ.410.10 కోట్లు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు పాల్గొన్నారు.













## కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా తోట వెంకన్న

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా తోట వెంకన్న నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు కేటాయించిన ఛాంబర్ ను గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, 10వ డివిజన్ అధ్యక్షుడు శోభన బోయిన కుమార్ యాదవ్, మంద రాకేష్, తోట శ్రీనివాస్ తోపాటు 10వ డివిజన్ కార్యకర్తలు మిత్రులు, శ్రేయోభిలాషులు వెంకన్నకు అభినందనలు తెలిపారు.



## బీజేపీ సీనియర్ నాయకులకు గంట రవికుమార్ పరామర్శ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ సీనియర్ నాయకులు మార్టిన్ లూథర్ ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ గురువారం వారి ఇంటికి వెళ్లి అతడి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. 14వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొత్తకొండ రాజు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ పాల్గొన్నారు.

## ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ లక్ష్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపాలిటీ ఒకటో వార్డు సీఎస్ఐ సెంటర్-2 ఎస్సీ కాలనీ అంగన్వాడీ సెంటర్ లో స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది. కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు తల్లిదండ్రులకు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని తెలిపారు. ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని, తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడతారని తెలిపారు. అపరిశుభ్రత వల్లే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మడికొండ భాగ్య, ఆశ వర్కర్లు మడికొండ కవిత, మడికొండ సుధా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేపు అంతర్జాతీయ యోగా డే



**వరంగల్ వాయిస్, పరకాల :** రేపు అంతర్జాతీయ యోగా డే అని, దానిని ఘనంగా జరుపుకోవాలని యోగ ట్రైనర్ కొలువురి రాజేశ్వరరావు అన్నారు. ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరకాలలో ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు జరుగుతున్నాయిని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఉచిత యోగ ట్రైనింగ్ ఇస్తూ పరకాల పట్టణంలో చాలామందికి యోగ విధానం, మెలకులు నేర్పుతున్నానని అన్నారు. శారీరక వ్యాయామాలు, ప్రాణయామం చేయడం వల్ల రకరకాల రుగ్మతలను శరీరానికి రాకుండా దూరం చేయవచ్చునని తెలిపారు. నేటి రోజుల్లో ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిళ్లు సహజమని, వాటి నుంచి ఉపమశమం పొందాలంటే యోగాతోనే సాధ్యమని అన్నారు.

## నాయినిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా గురువారం బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, 53వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎర్ర మహేందర్, బొంత రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు కల్లూరి పవన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలి

### వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ కాళోజీ జంక్షన్ లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ మే 5న దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో 6గురు హర్యానాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్షకు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుంచి రూ.30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చెలగాటం ఆడాయని ఆరోపించారు. కేంద్రం అసమర్థత, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది మంది నీట్ పరీక్షను రాసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు దీనిపై ప్రధాన మంత్రి మోడీ నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా ఈ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యత వహించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.అశోక్ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్ నాయక్, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, సుదర్శన్, కండె నర్సయ్య, రాజమణి, అనుకారి అశోక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో అర్హులకు అవకాశం కల్పించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 2024 ఉపాధ్యాయ పదోన్నతులలో కొందరు ఉపాధ్యాయులు రెండు, మూడు ఆప్షన్స్ ఇవ్వడంతో వారందరికీ వారి సీనియారిటిని అనుసరించి ఒక్కొక్కరు రెండు, మూడు సబ్జెక్టులకు పదోన్నతులు పొందారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ అన్నారు. కాబట్టి, వారు ఎంచుకున్న సబ్జెక్టులలో జాయిన్ అయిన తర్వాత ఏర్పడిన ఖాళీలు అర్హులకు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించి న్యాయం చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారిణి వాసంతిని జీటీఏ అధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి వినతిపత్రం అందజేసి తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమలో జనరల్ సెక్రటరి పి.వీరాచారి, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వర్ రావు, ట్రెజరర్ డి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలు పెంచాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పరకాల నియోజవర్గం రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల బ్లడ్ బ్యాంక్ వచ్చిన సందర్భంగా చల్లా రోజా ఆధ్వర్యంలో ఎన్ హెచ్ఎం ఉద్యోగుల 4000 కుటుంబాలకు వేతనాలు పెంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ 510 జీవోలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, వెంటనే జీవోను సవరణ చేసి నాలుగు వేల కుటుంబాలకు వేతనాలు పెంచాలని కోరారు. వేతనాలను ప్రతి నెల 1వ తేదీన రెగ్యులర్ ఉద్యోగులకు మాదిరిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా (ఏఐటీయూసీ) ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బత్తుల విష్ణుమూర్తి, బ్లడ్ బ్యాంక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ చల్లా రోజా, స్టాఫ్ నర్సు సంగాల ప్రమీల, ల్యాబ్ టెక్నీషియన్లు సుమలత, ప్రశాంత్, ల్యాబ్ అటెండెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, వేలేరు :** మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ తయ్యాబ్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి రూ. 2లక్షల 50వేలు, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన మడికంటి మధుకు రూ.80 వేలువారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధితో రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### బాధుతుడికి ఎల్‌ఓసీ అందజేత..

**వరంగల్ వాయిస్, జఫర్‌గఢ్ :** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరిఅన్నారు. జనగామ జిల్లా, జఫర్ గడ్ మండలం, తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన నాగపూరి సాంబకుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలియగానే తక్షణమే స్పందించిన శాసనసభ్యుడు కడియం శ్రీహరి అత్యవసర చికిత్స నిమిత్తం రూ.2లక్ష 50 వేల ఎల్ ఓసీ లెటర్ మంజూరు చేయించి గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు, ఇతర నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పిల్లల్లో నులి పురుగుల నివారణే లక్ష్యం

## డీఎంహెచ్ఓ డాక్టర్ బి.కళావతి భాయి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో డీ వార్మింగ్ మాత్రల పంపిణీని డీఎంహెచ్ఓ డాక్టర్ బి.కళావతి భాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని చిన్నారులు నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, ఏడాది నుంచి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు దోహదం చేస్తాయని, జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపరు. ఈ రోజు వేసుకొని పిల్లలకు 27న వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నరు. అదేవిధంగా పిల్లలందరికీ ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నామని, పిల్లల్లో ఉన్న నులిపురుగులను ఈ మాత్ర నివారిస్తుందని తెలిపరు. ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లలకు 200 ఎంజీ, సగం మాత్ర, నీటిలో కలిపి తాచాలని , మూడేళ్ల నుంచి 19 వయస్సు గల పిల్లలకు 400 ఎంజీ మొత్తం మాత్ర నమిలి మింగాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలలో , అంగన్వాడీ సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్లలో ఆల్బెండజోల్



మాత్రలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్ర వేసుకున్న కొందరు, పిల్లలకు వాంతులు, వికారం కలిగితే వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డీపీహెచ్ఎన్ఓ మంగమ్మ, కేవీ రాజు, పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ఈఓ రామకృష్ణ, ఎంఎల్ హెచ్ పి.దీపిక, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త అరుణ, రాజేందర్, రేణుక, పద్మ, ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, రేగొండ :** నులి పురుగుల నివారణతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ హిమబిందు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్ సీ పరిధి గ్రామాల్లోనీ గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వందశాతం ఆల్బెండజోల్ మాత్రలను వేయించామని అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేగొండ వైద్య అధికారి డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అధ్యక్షురాలు పున్నం లక్ష్మీ రవి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మి రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో నులి పురుగుల నిర్మూలనకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఆల్బెండజోల్ మాత్రలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే, వైద్యాధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో ఎనీమియా నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఏడాది నుంచి 19 సంవత్సరం లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం రంగయ్య పల్లి-లింగాల లోని ఎంజేపీ బాలికల హాస్టల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగొండ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లలో మొత్తం 5970 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందరికీ ఈరోజు ఆల్బెండజోల్ మాత్రలను అందించి 100శాతం సాధించడం జరిగిందని డాక్టర్ హిమబిందు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, సూపరిండెంట్ దండ లింగారెడ్డి, ఎర్రబాటి రామారావు, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## అల్బెండజోల్ మాత్రల అందజేత



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** చిన్న పిల్లలతో పాటు యువత అనారోగ్యానికి కారణమవుతున్న నులి పురుగులను నివారించడానికి అల్బెండజోల్ మాత్రలు అందిస్తున్నామని జడ్పీ స్కూల్ హెచ్ ఎం నర్సింహా రావు తెలిపారు. నులి పురుగుల నివారణకు పాఠశాల విద్యార్డులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కడుపులో నులి పురుగులు ఉంటే కడుపు నొప్పి, నీరసం, బరువు తగ్గటం లాంటి సమస్యలు ఏర్పాడుతాయని వివరించారు. వీటి నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పక తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, శంకర్, కమల, సమిత, అనిత ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ వేద పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో శ్రీ వేద పాఠశాలలో నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా గురువారం రోజు బాలబాలికలకు ప్రభుత్వం అందిస్తున్న నట్టల గోలీలు ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ అభినందన్ రెడ్డి పర్యవేక్షణలో ఇవ్వడం జరిగింది. చిన్నపిల్లలు నట్టల వలన ఇబ్బందులకు గురవుతుంటారు. కాబట్టి, ప్రభుత్వం పిల్లల ఆరోగ్య దృష్ట్యా ఈ టాబ్లెట్లను అందిస్తుందని ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా, మౌనిక, ఏఎన్ఎం సరళ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం




**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా బాలబాలికలకు నట్టల గోలీలు అందజేశారు. చిన్నపిల్లలు నట్టల వలన చాలా ఇబ్బందులకు గురవుతుంటారని, వాటి నివారణకు తెలంగాణ ప్రభుత్వం ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల బాలబాలికలు అందరికీ, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు, ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులకు, పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులందరికీ ఉచితంగా నట్టల మాత్రలు ఆల్బెండల్జోల్ మాత్రలు వేస్తున్నారు. ఈ మందులను ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆర్ బీఎస్ కే మొబైల్ టీం వైద్య బృందం మండలంలో అందజేస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ చేతులను భోజనం చేసే ముందు సబ్బుతో కడుక్కోవడం, కాలకృత్యాలు తీర్చుకున్నప్పుడు చేతులను సరిగ్గా కడుక్కోవడం, కూరగాయలు పండ్లు తినేముందు నీటితో శుభ్రంగా కడిగిన తర్వాత ఉపయోగించడం వలన నట్టలను నివారించవచ్చు. నట్టలతో పిల్లలలో తరుచు కడుపు నొప్పి, వికారం, వాంతులు, ఆకలి మందగించడం, పెరుగుదల సరిగా లేకపోవడం, రక్తహీనత మొదలగు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. గురువారం జరిగిన నట్టల నివారణ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్బీఎస్కే పరకాల టీం వైద్య బృందం, చర్లపల్లి ఆరోగ్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది డాక్టర్ రవీందర్, డాక్టర్ సంధ్యారాణి, బోస్ బాబు, రమేష్, కవిత, ఏఎన్ఎం రేణుక , ఆశా వర్కర్లు రమాదేవి, రజిత, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, పరుశవేణి జ్యోతి, రమేష్ పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పిల్లలకు టీపీసీసీ గీతా సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగు నివారణకు ఒక సంవత్సరం వయసు నుంచి 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. నులి పురుగుల వల్ల పిల్లలు బలహీనంగా మారుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, సమత, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్ చంద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ఎంఎస్-2024, యూఎస్ఏ సదస్సులో డా.శ్రీశైలం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రముఖ విద్యా సంస్థ ఎస్ఆర్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డా. శ్రీశైలం అమెరికాలోని ఇల్లీ నాయిస్ యూనివర్సిటీలో ఈనెల 17 నుంచి 21 వరకు జరుగుతున్న ఇంటర్నేషనల్ సింపోసియం ఆన్ మాలిక్యులర్ స్పెక్ట్రాస్కోపీ (ఐ.ఎస్.ఎం.ఎస్)-2024 , సదస్సులో పాల్గొని" స్ట్రక్చరల్, ఎనర్జిటిక్, వైబ్రేషనల్, మెడిసినల్, మాలిక్యులర్ ప్రాపర్టీస్ ఆఫ్ సబ్ స్టుటెడ్ పైరజోల్స్" అనే అంశంపై తమ పరిశోధన ఫలితాలను విజయవంతంగా ప్రదర్శించినట్లు తెలియజేశారు. ఇందుకు గాను, శ్రీశైలం ఈనెల13నఅమెరికాకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఏ.వరదా రెడ్డి, ప్రో.ఛాన్సలర్ .ఏ. మధుకర్ రెడ్డి, వీసీ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అర్చనా రెడ్డి, ఫ్యాకల్టీ అసోసియేషన్ డీన్ ప్రొఫెసర్ వి.మహేష్, ప్రొఫెసర్. జి.రమణారావు, తోటి అధ్యాపకులు శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆన్ లైన్ లో శ్రీశైలం మాట్లాడుతూ ఎస్ఆర్ యూనివర్సిటీ మేనేజ్ మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్‌లో ముగిసిన క్యారం బోర్డ్ పోటీలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారం బోర్డ్ ఫైనల్ మ్యాచ్ పోటీలను కోశాధికారి బోళ్ల అమర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్ లో రాజు-అశోక్, సంతోష్-రాజన్ బాబు తలపడగా రాజు-అశోక్ గెలుపొందారు. గెలుపొందిన వారిని ఉపాధ్యక్షు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు నయీం పాష, కందుకూరి సంజీవ్ అభినందించారు. నేటితో క్యారం బోర్డు పోటీలు ముగిశాయని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు.

# మద్యంపై ఉన్న ధ్యాస విద్య మీద లేదు

## ఏబీవీపీ హనుమకొండ జిల్లా కన్వీనర్ సుజిత్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని ఏబీవీపీ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ అన్నారు. దాదాపు రాష్ట్రంలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు సరిగా మూత్రశాల, తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి 100 రోజుల్లో ప్రతి ఒక్క జిల్లాకు ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు కానీ, ఏమీ చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో సరైన వసతి లేక ఎన్నో పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అడ్మిషన్ ఫీజుల పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి అధికారులు వంత పాడుతున్నారని ఆరోపించారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. .ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులకు అప్పగింత



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మండల కేంద్రానికి చెందిన నిజామోద్దీన్, బాషిపొంగు వంశీలు తన ఫోన్ పోగొట్టుకోవడం జరిగిందని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో https://www.ceir.gov.in వెబ్‌సైట్ ఉపయోగించి ట్రేస్ చేసి వారికి మొబైల్ ఫోన్లు మరిపెడ 2వ ఎస్సై సంతోష్ అందజేశారు. కానిస్టేబుల్ లింగయ్యను ఎస్సై అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ లను ఎక్కడైనా మర్చిపోయిన, పోగొట్టుకున్న, ఎవరైనా దొంగలించిన తమ మొబైల్ ఐఎంఐ నెంబర్ తో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. బాధితులకు పోగొట్టుకున్న మొబైల్స్ అందజేయడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు కడియం పరామర్శ



**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** మండలంలోని బానాజీపేట గ్రామంలో గురువారం మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గొరిగే భిక్షపతి భౌతిక కాయాన్ని గురువారం మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి నివాళులర్పించారు. అలాగే అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెరుకు గౌరయ్య, కన్నా సుధాకర్ చిత్రపటాలకు పూలమాల నివాళులర్పించారు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన పేర్ని జ్యోతి మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మారుజోడు రాంబాబు, జడ్పీటీసీ బోల్లం మణికంఠ, అజయ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గాదే మహేందర్ రెడ్డి, గుట్ట భాస్కర్ రెడ్డి, ఎంపీపీ మేకల నరేందర్, వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని ఉషా రవి, గట్టేశం ఎదునూరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం కాకుండా చూడండి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో ఉన్నటువంటి ప్రజానీకానికి తాగునీరు అందించడానికి వివిధ వార్డులలో ఏర్పాటుచేసిన వాటర్ గ్రేట్ వాల్స్ కు చుట్టూ సిమెంట్ ఓడలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, ఆ సిమెంట్ ఓడలపై పైకప్పులను నిర్మించకపోవడంతో అందులో చెత్తాచెదారం చేరడంతో, వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలకు త్రాగునీరు అందించే వాటర్ గ్రేట్ వాల్ ను విడుదల చేసిన సమయంలో ఆ ఓడలలో నిల్వ ఉన్న మురుగు నీరు మంచినీరులో చేరడంతో తాగునీరు కలుషితమతుందని పలు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం, అందులో సీజన్ వ్యాధులు ప్రారంభమైన కాలం కాబట్టి, మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వాటర్ గ్రేట్ వాల్ చుట్టూ ఏర్పాటుచేసిన సిమెంట్ ఓడలపై పైకప్పులను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు మున్సిపల్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్




**వరంగల్ వాయిస్, నర్సంపేట :** అఖిల భారత విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఇప్పుడు గద్దెనెక్కి విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఈ రాష్ట్రంలో మద్యం శాఖకు మంత్రి ఉన్నాడు కానీ, విద్యాశాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటని, తాగుబోతులకు ఉన్న విలువ విద్యార్థులకు లేదని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని కోరారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన చర్యలేవని ప్రశ్నించారు. ప్రభుత్వ గుర్తింపు, నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్నభోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించి నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పై, కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఇరవై నాలుగు వేల పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్వావెంజర్లను నియమించాలని, అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాల శశి కుమార్, కార్యకర్తలు ఆది, జశ్వంత్, కార్తీక్, విక్కీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# 30న విశ్వ సమాజం ఆవిర్భావ సభ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జూన్ 30న హనుమకొండలోని జయ కృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ లో "విశ్వ సమాజం" ఆవిర్భావ సభ నిర్వహించనున్నామని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వ సమాజం వ్యవస్థాపకుడు విశ్వ జంపాల తెలిపారు. వరంగల్ ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమానవీయ విలువలతో కూడిన మానవ జీవన సంస్కృతి, నాగరికతలను భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం అనే పంచ భూతాల సైద్ధాంతిక అవగాహనతో మానవీకరించడం. భౌతిక, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక విలువలతో ప్రకృతి ఆధారిత మానవ జీవన సంస్కృతి, నాగరికతలను ప్రజల మధ్య నెలకొల్పడం. అందుకు ఆచరణాత్మక ఆలోచన, కార్యాచరణ, భావజాల వ్యాప్తితో ప్రజలను చైతన్య పర్చడం. విశ్వ మానవ శ్రేయస్సు కోసం ఈ లక్ష్య ప్రకటనకు అనుగుణంగా కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, లింగ భేదం చూపకుండా ఈ భావజాల వ్యాప్తి, కార్యాచరణలో ఎవరైనా, ఎక్కడైనా పాల్గొనవచ్చు, ఆచరించవచ్చున్నారు. విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ప్రజా కవి జయరాజు ముఖ్యఅతిథిగా, కవి విమర్శకుడు గుంటూరు లక్ష్మీ నరసయ్య ప్రధానవక్తగా పాల్గొననున్నారు. ఈనెల 30న జరగనున్న విశ్వసమాజం ఆవిర్భావ సభలో ప్రకృతి వాదులు, ప్రజాస్వామ్యవాదులు కౌలు కళాకారులు మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విశ్వ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగవెల్లి జితేందర్, సామ్రాట్, బాజె సైదులు, కొమిరె సాకీ, దురుసోజు రమేష్, అంకేశ్వరపు ఐలయ్య, కూతురు సత్యనారాయణ, గొడ్డుగోర్ల నరేందర్, రాచమల్ల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాల పంపిణీ



**వరంగల్ వాయిస్, కాజీపేట :** దర్గా కాజీపేట గ్రామానికి చెందిన సేవా సన్నిధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దర్గా కాజీపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు, ఉర్దూ మీడియంలో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. చిన్ననాటి స్నేహితులు వాట్సప్ గ్రూపుగా ఏర్పడి ప్రతినెల కొంత డబ్బును పోగు చేసి అలా వచ్చిన సొమ్ముతో సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా మూడు పుస్తకాలను అందిస్తుంది. కానీ, ప్రాథమిక పాఠశాలలో చదివే ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇవ్వడం లేదు. ఇది గమనించి సంస్థ ప్రతినిధులు వారు నెలనెల పోగు చేసుకున్న సొమ్ముతో 130 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. గ్రూప్ ముఖ్య అడ్మిన్ రాజన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిరిమల రాధాకృష్ణ, కందగట్ల సత్యనారాయణ, చందు, రవి ప్రసాద్ , అడ్డగట్ల విజయ్, రామచంద్రం, మురళీకృష్ణ, ఎస్.శ్రీనాథ్, బి.రమేష్, ఎం.శ్రీనివాసరావు, భిక్షపతి, రవీందర్, పోరండ్ల నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాధాకృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాకూడదని, ప్రతిభ ఉంటే చదువుతూ పేదరికం జయించవచ్చని చెప్పారు. పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ఎప్పుడూ తమ సంస్థ ముందుంటుందని సత్యనారాయణ అన్నారు. పేద విద్యార్థుల చదువుకు తమవంతుగా ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని రామచంద్రం అన్నారు.

# పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన ఇద్దరికి సన్మానం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన కోగిల అనిల్, కోగిల సుమన్ కానిస్టేబుళుగా ఎంపికైన శుభ సందర్భంగా వారిని పరకాల నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో యువకులంతా కూడా ఆటల్లో, చదువుల్లో ప్రతిభ కనబరిచి మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడి సొంత గ్రామాలకు సేవ చేయాలని కోరారు. గ్రామాలలో ఉండే యువకులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారికి మంచి సలహాలు ఇస్తూ ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడే విధంగా సహకరించాలని కానిస్టేబుల్స్ గా ఎంపికైన వారికి మల్లేశం గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోగిల అర్జున్, కోగిల సుకుమార్, కోగిల మహేష్, కోకిల సాయి, కోగిల విష్ణు, కోగిల సిద్దు, కోగిల శివ, కోగిల రాము, కోగిల శ్రీకాంత్, కోగిల రాజేష్, కోగిల సుమన్, కోగిల చరణ్, కోకిల దయాకర్, కోగిల చంటి, యువకులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కృషి చేయాలి

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** షెడ్యూల్డ్ తెగల సాంఘిక- ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక-ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలన్నారు. అందుకు కమిషన్ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ఎర్రయ్య, డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి, ఆర్ సీఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# గోదావరి కరకట్ట నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలి

## కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, మంగపేట :** గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని, నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని గోదావరి నది కరకట్టను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పరిశీలించారు. రూ. 64 కోట్ల రూపాయల నిధులతో 2.5 కిలోమీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం పూర్తి అయితే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామలు సురక్షితంగా ఉంటాయని, కరకట్ట నిర్మాణంలో ఉపయోగించే ముడి సరుకు నాణ్యతను అధికారులు పరిశీలించాలని కాంట్రాక్టర్లు , అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తహసీల్దార్ వీరస్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, ఏఈ వలి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కమిటీలో జిల్లాకు సముచిత స్థానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర తృతీయ మహాసభ సమావేశం రెండు రోజులు జరిగాయి. ఈ మహాసభ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా గాడిపెల్లి మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కంకణాల సంతోష్,పెండ్యాల వేణుమాధవ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పదవీ బాధ్యతలను స్వీకరించగా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాడిపెల్లి మదు గౌడు, కంకణాల సంతోష్,వేణుమాధవ్ రావులు మాట్లాడుతూ తమ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయిల్ పామ్ రైతులకు ప్రోత్సాహక రాయితీ విడుదల

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఉద్యాన సంచాలకులు, కె. అశోక్ రెడ్డి ఆయిల్ పామ్ రైతుల అభ్యున్నతికి, ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రాయితీ నిధులు రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయుటకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1621.28 లక్షల నిధులు విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లాలో 2022-23 సంవత్సరంలో ఆయిల్ పామ్ నాటిన రైతులకు రెండవ సంవత్సరం ఆయిల్ తోట మెయింటెనెన్స్ కు సంబంధించి అంతర పంటల కోసం, తోట యాజమాన్యంకు రూ.158.52 లక్షలు విడుదలయ్యాయి. మొత్తం 925 మంది ఆయిల్ పామ్ రైతులకు అంతర పంటల సాగుకు రూ.2100, రూ.2100/- ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం మొత్తం కలిపి రూ.4200 ఒక ఎకరానికి చొప్పున మొత్తం నిధులు రూ.158.52 లక్షలు 3774 ఎకరాలకు విడుదలయ్యాయి. సదరు రాయితీ సొమ్మును సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లాలో అనువైన నేలలు, వాతావరణం తదితర పరిస్థితులు అన్ని రకాల ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, కూరగాయలు, పూలు, మల్బరీ తదితర వాటిని సాగు చేయుటకు అనుకూలంగా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో మల్యాల గ్రామంలో ఉద్యాన పరిశోధన స్థానం, ఉద్యాన కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం ఉంది. ఇక్కడ ఉన్న శాస్త్రవేత్తల ద్వారా విస్తరణ సిబ్బందికి, రైతులకు పంటల సాగుపై పలు సాంకేతిక సలహాలు నిత్యం అందుబాటులో అందించబడతాయి. ప్రస్తుత వాతావరణ మార్పులు, పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ, డెంగీ, కరోనా, పలు వైరస్ ల వలన కలిగే వ్యాధుల నుంచి సంరక్షణకు, రోగ నిరోధక శక్తి కోసం మంచిపోషకాలు (ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థం, యాంటీ ఆక్సిడెంట్స్) ఔషధ గుణాలు ఉన్న నూతన పంటల సాగు చాలా ముఖ్యం. పంట మార్పిడి వలన పోషకాలు అందరికి అందుబాటులో ఉండి రోగ నిరోధక శక్తి పెరిగి, రైతుకు నికర ఆదాయం వస్తుంది. పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, నూతన పంటలైన డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, బోడ కాకర పండ్ల తోటలైన మామిడి, నేరేడు, పనస, సీతాఫలం, నిమ్మ, అరటి, బొప్పాయి, సపోటా, జామ, పుచ్చ, దోస పండులతో పాటు పూలు, కూరగాయలు, ఆకు కూరలు, మిరప, పసుపు, వెల్లుల్లి, అల్లం, ఉల్లి, మల్బరీ, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ, ఆవాలు, కుసుమ, పశు గ్రాసాలు తదితర పంటలు సాగు చేయటానికి జిల్లా రైతులకు విజ్ఞప్తి. మహబూబాబాద్ జిల్లాలో రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నారు. కాబట్టి, రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలు మార్కెట్ డిమాండ్ ను బటటీ పంటలు సాగు చేసి అధిక దిగుబడులు, ఆదాయం పొందాలన్నారు.



# అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వద్దు

## జిల్లా ఎస్పీ శబరీష్



**వరంగల్ వాయిస్, గోవిందరావుపేట :** పట్టణాలకు దూరంగా దట్టమైన అడవిలో ఉంటూ కనీస వసతులైన విద్యుత్ లేకుండా జీవనం కొనసాగిస్తున్న గుత్తి గుంపు ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా జిల్లా ఎస్పీ శబరీష్ గురువారం గోవిందరావుపేట మండలం పస్రా పరిధిలో గల బూడిదగడ్డ గుత్తి కోయ గుంపు ను సందర్శించారు. బూడిద గడ్డ ప్రజలతో మాట్లాడిన ఎస్పీ ఈ సందర్బంగా వారి సమస్యలను అడిగి తెలుసుకోగా, వారు ప్రధానంగా తాగునీటి సమస్య ఎదురుకుంటున్నట్లు తెలిపారు. వెంటనే తాగునీటి సమస్య తీర్చేవిధంగా చర్యలు చేపడుతానని, అలాగే వర్షాకాలం వస్తున్నందున మలేరియా గానీ, ఇతర జ్వరాల పట్ల జాగ్రత్తలు వహించాలని, అవసరమగు మందులను అందచేసే విధంగా చర్యలు చేబడతామని, సోలార్ లైట్స్, ఇతర కనీస అవసరాలు సమకూర్చే విధంగా సీఐ, ఎస్ఐలకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. స్వార్థప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు, గుత్తి కోయ గుడాల అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి వారిని బలిచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్నీ గమనించి అసాంఘిక శక్తులకు ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వొద్దని, కొత్త వ్యక్తులు తమ గూడాలకు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు. అనంతరం పిల్లలకు చాక్లెట్ బిస్కెట్స్ పంచిపెట్టారు. పిల్లల కు ఆన్ లైన్ లో టీవీలు ఏర్పాటు చేసి చదువుకునే దిశగా ఏర్పాట్లపై పరిశీలిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ములుగు రవీందర్, ఎస్సై పస్రా కమలాకర్, ఆర్ఎస్ఐ రాకేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం గొప్పది



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అన్ని దానాల్లో కల్లా విద్యాదానం చాలా గొప్పదని పేద విద్యార్థుల చదువు కోసం దాతలు అందించే సహాయం మరువలేమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ అన్నారు. కురవి మండలం రాజోలు గ్రామంలోని బాలు తండాలో డెస్టిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిషన్ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్దులకు ఎడ్యుకేషన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాతలు, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకొని, ఉన్నతంగా చదవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. దశాబ్ద కాలం నుంచి టీచర్లు ఎదురుచూసిన పదోన్నతను అధికారం చేపట్టిన కేవలం నాలుగు నెలలోనే అందించామని వివరించారు. రాష్ట్రంలోని 10వేల మంది ఉపాధ్యాయులుగా ప్రమోషన్ల అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం శు భపరిణామన్నారు. నేటి పోటీ యుగంలో విద్యా చాలా అవసరమని, దానిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సాధించి చదువులో రాణించి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కురవి మండలాధ్యక్షుడు అంబటి వీరభద్రం, కిషన్ లాల్ రాజ్‌పుత్, అరుణచౌదరి, సోను రాజ్‌పుత్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఇద్దరు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.1000 జరిమాన విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ.1200 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె. శ్రీధర్ తెలిపారు.



# ఒకే సారి రెండిటితో..

**పుష్ప రిలీజ్ రోజే ఛావా విడుదల**

**రెండింటిలోనూ రష్మికే హీరోయిన్**



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కలిసి నటిస్తున్న సినిమా 'పుష్ప – 2 ది రూల్'. సుకుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కావాల్సి ఉండగా, షూటింగ్ ఆలస్యంతో డిసెంబర్ 6కు మార్చారు. అయితే, రష్మిక మాత్రం ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఎందుకు అంటే.'ఛావా' కూడా అదేరోజు.. రిలీజ్ కాబోతోంది. పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయిపోయింది రష్మిక. దీంతో ఆమె ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమా తర్వాత వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. పుష్ప తర్వాత మరో భారీ హిట్ సినిమా 'యానిమల్'. దీంతో రష్మికకు బాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోయింది. వరుస ప్రాజెక్ట్ లతో బిజీ బిజీగా ఉంది. విక్కీ కౌశల్ తో ఆమె నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజీ జీవిత కథ ఆధారంగా ఈసినిమా తెరకెక్కుతోంది. అయితే, ఆ సినిమా కూడా డిసెంబర్ 6నే రిలీజ్ అవుతుందట. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని, ఏదో ఒక సినిమాపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారట రష్మిక. రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి. 'పుష్ప' ఇప్పటికే బాలీవుడ్ ని షేక్ చేయడం, ఛత్రపతి శివాజీ లాంటి పవర్ ఫుల్ కథ కావడంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి ప్రేక్షకుల్లో. రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని అనుకుంటున్నారట. అయితే బీ టౌన్ లో వినిపిస్తున్న మరో వార్త ఏంటంటే? 'ఛావా' సినిమాని పోస్ట్ పోన్ చేసే యోచనలో ఉన్నారట మేకర్స్. పుష్ప – 2' సినిమా నుంచి రిలీజైన రెండు పాటలు, అల్లు అర్జున్ లుక్ అన్నీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ అయితే ఫిదా అయిపోయారు. దీంతో ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేశారు చాలామంది. అయితే, ఇప్పుడు దాన్ని పోస్ట్ పోన్ చేస్తూ ప్రకటించారు. దానికి కారణం కూడా చెప్పింది మైత్రీ మూవీ మేకర్స్. సినిమా షూటింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పోస్ట్ ప్రొడక్షన్ కి కూడా టైం పడుతుందని, క్వాలిటీ సినిమాని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే సినిమా పోస్ట్ పోన్ చేసినట్లు చెప్పింది. సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప' బాక్సాఆఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అటు నార్త్ లో కూడా ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించారు. 'పుష్ప 2'లో మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాజిల్, కన్నడ హీరో ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేవి శ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.



## క్లీంకార రాకతో జీవితాలు పరిపూర్ణం

**ఉపాసన ఎమోషన్ వీడియో**

రామ్ చరణ్, ఉపాసనల గారాలపట్టి క్లీంకార మొదటి పుట్టినరోజు ఈరోజు సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు వెల్లువెతుతున్నాయి. ఉపాసన ప్రసవించి ఏడాది అయింది. ఈ విషయాన్నీ చెబుతూ తన కుమార్తెకు విషెస్ చెబుతూ ఉపాసన ఓ ఎమోషనల్ వీడియో షేర్ చేశారు. 'నా ప్రియమైన క్లీంకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నీ రాకతో మా జీవితాలు పరిపూర్ణమయ్యాయి. మా జీవితాల్లో ఆనందం నింపినందుకు ధన్యవాదాలు' అంటూ ఇన్ స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేశారు. ఈ వీడియోను ఇప్పటికే లెక్కలేనన్నిసార్లు చూసినట్లు ఉపాసన ఆ వీడియోలో చరణ్, ఉపాసనతోపాటు ఇరు కుటుంబాల వారు క్లీంకార పుట్టినప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు. గతేడాది ఉపాసన పుట్టినరోజు నాడు చరణ్ ఈ వీడియోను షేర్ చేశారు. ఇప్పుడు దాన్నే మరోసారి ఆమె అభిమానులతో పంచుకున్నారు. క్లీంకార డెలివరీ టైమ్ నుంచి తమ కుటుంబంలో ఎలాంటి సందడి వాతావరణం నెలకొందో అన్న విషయాలను ఈ వీడియోలో చూపించారు. ఇక క్లీంకారకు మెగా అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'లిటిల్ వండర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు' అని కాజల్ కామెంట్ పెట్టగా.. 'హ్యాపీ బర్త్‌డే లిటిల్ స్టార్' అని కియారా అద్వాణీ, రకుల్ ప్రీత్ సింగ్ రిప్లై పెట్టారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్ట్టింట వైరల్ అవుతోంది.

## లక్కీ భాస్కర్‌తో వస్తున్న దుల్కర్

విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ నటుడిగా జాతీయ స్థాయిలో చక్కని గుర్తింపు సొంతం చేసుకున్నారు దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' లాంటి చిత్రాలతో విజయాలను అందుకున్నారు. ఆయన తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్+ఫ్+న్మెంట్స్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపించ నున్నారు. ఈ చిత్రం నుంచి 'కోపాలు చాలండి శ్రీమతి గారు...కొంచెం కూల్ అవ్వండి మేడం గారు' అంటూ సాగే గీతాన్ని యూనిట్ బుధవారం విడుదల చేసింది. జీవీ ప్రకాష్ కుమార్ ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ గీతాన్ని విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు ఆలపించారు. శ్రీమణి సాహిత్యం ఈ గీతానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నిమిష్ రవి, ఎడిటర్:నవీన్ నూలి.







## కల్కి ఓ అద్భుత సినిమా

కథే కాదు... ఆ ప్రపంచానికి సంబంధించిన విజువల్స్ మొదలుకొని ప్రతి అంశాన్నీ ఊహించుకుని భవిష్యత్తుతో ముడిపడిన ఓ అద్భుతమైన సినిమాని తెరకెక్కించాడు నాగ్ అశ్విన్. ఇందులో నేనొక భాగం కావడం నాకెంతో గర్వకారణం అన్నారు ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్. 'ఈ సినిమా ఓ కొత్త ప్రపంచం. నాకు ఎప్పటికీ మరిచిపోలేని అనుభవాన్నిచ్చింది. ఏం తాగితే ఇలాంటి ఆలోచనలు వస్తాయా అనిపించింది. బుధవారం రాత్రి ముంబయిలో చిత్రబృందం విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించింది. ఈ సందర్భంగా యువ కథానాయకుడు రానా దగ్గుబాటి అడిగిన పలు ప్రశ్నలకు చిత్రబృందం సమాధానమిచ్చింది. వేడుకలో తొలి టికెట్‌ని అమితాబ్ బచ్చన్ కొని కమల్‌హాసన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడుతూ 'ఇలా తొలి ఆట తొలి టికెట్‌ని పొందే అవకాశం 'షోలే' సినిమాకి దక్కుంటే బాగుండేది. అప్పట్లో ఆ సినిమాని చూసిన అభిమానులకంటే ఎక్కువగా ఇప్పుడు 'కల్కి 2898 ఎ.డి'ని చూస్తారని ఆశిస్తున్నా. సినిమానీ అంతే నేర్పుగా తెరపైకి తీసుకొచ్చాడు' అన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ 'నేను కన్న కలల కంటే గొప్పది ఈ సినిమా. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణెలతో కలిసి నటించడం అద్భుతమైన అనుభవం' అన్నారు.

# వేడుకలకు వేదికేది.!



## ఆరు సంవత్సరాలైన హాల్ పూర్తి కాలే

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండలంలోని సామాన్యులు ఏ చిన్న శుభకార్యం చేసుకోవాలన్న అందుబాటులో ఫంక్షన్ హాళ్లు లేవు. శుభకార్యాలే కాదు చిన్న చిన్న సమావేశాలు నిర్వహించుకోవాలన్న ఇక్కడ ఒక్క సమావేశం మందిరం కూడా లేదు. ప్రైవేట్ మండపాలు, కన్వెన్షన్ హాల్ ఉన్నప్పటికీ నిర్వహకులు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఫలితంగా పేద, మధ్యతరగతి ప్రజలు అంత మొత్తం అద్దెలు చెల్లించలేని పరిస్థితి. మండలంలో దాదాపు 40 శాతం జనభా ఉన్న గిరిజనులకు అందుబాటులో ఉండేలా ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ ముందుకు వచ్చింది. అమ్మపాలెం గ్రామ సరిహద్దులోని రాజు తండా వద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణానికి దాదాపు ఎకరం భూమిని కెటాయించారు. రూ.1 కోటి నిధులు కెటాయించి 2018 లో అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్ గిరిజన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఇది జరిగి ఆరు సంవత్సరాలు కావస్తున్నా నిర్మాణ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఇంకా 20 శాతం పనులు మిగిలే ఉన్నాయి. దీంతో ఇది మధ్యపాన ప్రియులకు అడ్డగా మారింది. మద్యం సేవించి వదిలేసిన గ్లాసులు, వాటర్, క్వాటర్, బీర్ బాటిల్లు విచ్చలవిడిగ పడేయటంతో మురిగి కుప్పగా మారింది. పనులు వెంటనే పూర్తి చేయడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారకుండా వాచ్ మెన్ ను నియమించాలని, త్వరలోనే హాల్ ను వినియోగంలోకి తీసుకోరావాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు. ఈ విశయంపై సంబందిత గుత్తేదారులు కేశబోయిన కోటిలింగం వివరణ కోరగా గత ప్రభుత్వం అలస్యంగా బిల్లులు చెల్లించటంతో పనులు నెమ్మదిన సాగాయని మరో నెల రోజుల్లో హాల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# 106 ఏళ్ల వృద్ధురాలి మృతి

## మంచికి మారుపేరు అంకం నర్సమ్మ



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** నేటి వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాలతో మనిషి 60 నుంచి 70 ఏళ్లు బతకడమే కష్టంగా మారింది. అలాంటిది ఏకంగా 106 సంవత్సరాలు బతికిన ఓ వృద్ధురాలు గురువారం తుది శ్వాస విడిచింది. ఆమె మృతి చెందేవరకూ తన పని తాను చేసుకుని అందరి మెప్పు పొందింది. వివరాల్లోకి వెలితే..వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోటకు చెందిన అంకం నర్సమ్మ (106) గురువారం మృతి చెందారు. అందరిని అప్యాయంగా పలకరించే నర్మమ్మ మృతి చెందడంపై స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఇంటి ముందు నుంచి ఎవరు వెళ్లిన వారి యోగక్షేమాలను అడిగేవారని, మంచికి, ప్రేమకు మారుపేరుగా నిలిచిన నర్సమ్మ మృతి చెందడం తీరని లోటని స్థానికులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈమెకు ఇద్దరు కుమారులు అంకం సత్యం, అంకం శ్యామ్ కాగా 30 ఏళ్ల క్రితం భర్త చనిపోగా, కొన్నేళ్ల క్రితం చిన్నకొడుకు శ్యామ్ మృతి చెందారు. అలాగే కూతురు చంద్రకాంత ఉన్నారు. కాగా, నర్సమ్మకు మూడు తరాలకు చెందిన మనుమరాళ్లు, మనవళ్లు మొత్తం 38 మంది ఉన్నారు. పండుగలు, వేడుకలు ఏమైనా అయితే మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యత, వేడకలను ఎందుకు ఎలా జరుపుకుంటారు. అందులోని ప్రత్యేకతలను బంధువులకు, కుటుంబసభ్యులకు, ముఖ్యంగా ఈ తరం మనవళు ్లు, మనవరాళ్లకు ఆమె చక్కగా వివరించేది.




# కడియం కావ్యను కలిసిన ప్రతినిధులు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ లోక్ సభ సభ్యులరాలు డాక్టర్ కడియం కావ్యను గురువారం పలువురు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండలోని వారి స్వగృహంలో స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సమక్షంలో కావ్యకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, భారత్ బచావో నాయకులు రామబ్రహ్మం, వేణుగోపాల్ రెడ్డి, రాజ్ మహమ్మద్, ఓం బ్రహ్మం, డి.ప్రవీణ్, సాంబయ్య, బొమ్మల అంబేద్కర్, డాక్టర్ బి.సురేష్, పరుశు రాం, సురేందర్, జక్కుల రాజు, భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ అన్ని ప్రజాల సంఘాలతో చర్చించి నగరంలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శాయంపేటలో సిరికొండ పర్యటన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ పతి సిరికొండ మధుసూదనాచారి గురువారం శాయంపేట మండల కేంద్రంలో పర్యటించారు. అనంతరం పరికరాల స్వామి కులవృత్తి అయిన ఇస్త్రీ షాపును పరిశీలించారు. కులవృత్తులకు పెద్దపేట వేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకే చెందుతుందని కొనియాడారు. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, పరికరాల స్వామి, బండి రంజిత్, అశోక్ హాయ, రాబోయిన పోశాలు పాల్గొన్నారు.

# నులి పురుగులను నివారిద్దాం

## సంపూర్ణ ఆరోగ్యంగా జీవిద్దాం..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

## ఖిలా వరంగల్ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేసిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పిల్లల పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, వీరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటి నివారణకు వైద్యుల సూచన మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి సూచించారు. నులి పురుగు దినోత్సవం సందర్భంగా గురువారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు మాత్రలు తప్పక వేసుకోవాలని సూచించారు. వీటితో ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. సెలవుల్లో ఉన్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మాత్రలు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఉన్న 1,90,718 మంది పిల్లలందరికీ డి వామింగ్ గోలీలు ఇవ్వడానికి జిల్లాలో ప్రతి అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పంపిణీ చేయడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖలోని సూపర్వైజర్ కేడర్ సిబ్బంది ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు మాత్రలు వేసుకోవడం కుదరని పిల్లలు ఈనెల 27 తేదీన వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ భైరవైన ఉమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిషరాములు, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి, డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీ కేంద్రంలో..

# నులి పురుగుల దినోత్సవం

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 40వ డివిజన్ కరీమాబాద్ సెక్టార్ లోని సుభాష్ నగర్ (ఉర్సు) అంగన్ వాడీ కేంద్రంలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లల్లో నులి పురుగుల నిర్మూలన కోసం దీనిని ఏర్పాటు చేశామని ప్రకటించారు. ఈ సందర్భంగా సంవత్సరం పైబడిన వారికి మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ ఎంఎస్సీ కమిటీ సభ్యులు, పిల్లల తల్లులు, అంగన్ వాడీ విద్యార్థులు, ఆశా, అనిత, టీచర్ బి.సునిత తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com